## ఈ మాడ్యూళ్ళు ఎవరి కోసం:

వివిధ స్థాయిలో శిక్షణలు ఇచ్చే వారికి, శిక్షణ సంస్థలకు ఈ మాడ్యూళ్ళు సహకరిస్తాయి. శిక్షణ ఇవ్వటంలో మాడ్యూల్ ఒక పరికరం లాంటిది మాత్రమే. దీని ఆధారంగా శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించుకోవచ్చు గానీ శిక్షణ ఇచ్చే వారి సృజనాత్మక, అనుభవం, సాధన కూడా తప్పనిసరిగా ఉండాలి. ఈ మాడ్యూల్‌తో పాటు, తగిన సామాగ్రి, దీని కోసం తయారు కావటం ఎంతో ముఖ్యం.

## వీటిని ఉపయోగించుకునే విధానం:

ఈ నమూనాలు శిక్షణలు ఇచ్చే వారికి మార్గదర్శకంగా ఉపయోగపడతాయి. స్థానిక పరిస్థితులు బట్టి, శిక్షణా సమయం బట్టి, అందుబాటులో ఉన్న వనరులను బట్టి మాడ్యూళ్ళలో తగిన విధంగా మార్పులు, చేర్పులు చేసుకోవచ్చు. ఇందులో పొందుపరిచిన కొన్ని మాడ్యూళ్ళు పూర్తి స్థాయిలో ఉన్నాయి. కొన్ని మాడ్యూళ్ళు క్లుప్తంగా ఉన్నాయి. వేటిల్లోనూ రీడింగ్ మెటీరియల్ జత పరచలేదు. ఈ మాడ్యూళ్ళు ఆధారంగా శిక్షణలు ఇచ్చేవారు స్వయంగా మాడ్యూళ్ళు తయారు చేసుకోవచ్చు.

ఏ అంశంలోనైనా వాసన్ సహాయ, సహకారాలు అవసరమైతే ఈ కింది చిరునామాలో సంప్రదించండి. వాటర్‌షెడ్ సపోర్ట్ సర్వీసెస్ అండ్ యాక్టివిటీస్ నెట్‌వర్క్ (వాసన్), 12-13-452, వీధి నెం.1, తార్నాక, సికింద్రాబాదు- 500 017 ఫోన్: 27015295/27015296 / 55284580